చురకలు



# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విస్తృత సమావేశం



**రామాయంపేట, ఏప్రిల్ 16 :**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈరోజు రామాయంపేట రైతు వేదికలో మండల స్థాయి విస్తృత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల ప్రత్యేక అధికారి సురేష్ కుమార్ (CPO) అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా మెదక్ అదనపు కలెక్టర్ ఎం. నగేష్ పాల్గొన్నారు. మండలానికి సంబంధించిన అన్ని శాఖల అధికారులు, గ్రామ సర్పంచులు, మహిళా సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్య లో కార్యక్రమానికి హాజరయ్యారు . ఈ సమావేశంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పురోగతిపై శాఖల వారీగా సమగ్ర సమీక్ష చేపట్టారు. వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, విద్య, వైద్యం, మహిళా శిశు సంక్షేమం, పౌర సరఫరాలు, ఉపాధి హామీ, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర విభాగాల అధికారులు తమ తమ శాఖల పనితీరును నివేదికల రూపంలో వివరించారు. గ్రామ స్థాయిలో పథకాల అమలులో ఉన్న లోపాలు, సవాళ్లు, వాటి పరిష్కార మార్గాలపై చర్చించారు.ప్రభుత్వ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. ప్రతి గ్రా మంలో సమస్యలను ముందుగానే గుర్తించి, సమయానికి పరిష్కరించే విధంగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా రైతులకు సంబంధించిన సేవలు, పంటల నమోదు, కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, ఉపాధి హామీ పనులు, అంగన్‌వాడీ, పాఠశాలల పనితీరు, ఆరోగ్య కేంద్రాల సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు.మహిళా సంఘాల పాత్రను ప్రశంసిస్తూ, స్వయం సహాయక సంఘాల ద్వారా గ్రామీణ ఆర్థికాభివృద్ధికి మరింత ఊతమివ్వాలని సూచించారు. సర్పంచులు, ప్రజాప్రతి నిధులు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించి, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను సక్రమంగా వినియో గించుకునేలా చేయాలని కోరారు.రాబోయే కాలంలో అమలు చేయబోయే పథకాలపై ముందస్తు ప్రణాళికతో పని చేసి, గ్రామాల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉండాలని సమావేశంలో నిర్ణయించారు. ప్రజా పాలనలో పారదర్శకత, బాధ్యతాయుత వైఖరి, సమయపాలన అత్యంత ముఖ్యమని అధికారులు పేర్కొన్నారు.ఈ సమావేశం ద్వారా మండల స్థాయిలో శాఖల మధ్య

# ప్రజలకు సేవ చేయడమే ప్రభుత్వ అధికారుల కర్తవ్యం

**• మంచిర్యాల ఆర్డీవో శ్రీనివాస్**

**జైపూర్, ఏప్రిల్ 16:**



తెలంగాణ రాష్ట్రం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన తరగతి ప్రణాళిక కార్యక్రమం పై జైపూర్ మండలంలోని సమస్త సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు, అన్ని శాఖల మండల స్థాయి అధికారులు ప్రజలతో రైతు వేదిక జైపూర్ నందు మండల స్థాయి సభ నిర్వహించడం జరిగింది. ఇట్టి సభ జైపూర్ మండల ప్రత్యేక అధికారి రాజస్వ మండలాధికారి జి. శ్రీనివాస రావు అధ్యక్షతన నిర్వహించగా, వారు జ్యోతి ప్రజ్వలన గావించి సమావేశం ప్రారంభించినారు. అనంతరం ముఖ్యమంత్రి వర్యులు యొక్క సందేశమును సభకు చదివి వినిపించడం జరిగింది. తర్వాత అన్ని శాఖల మండల అధికారులు తమ తమ శాఖల యొక్క ప్రగతి నివేదికలను చదివి వినిపించినారు. ప్రభుత్వ పథకాలను ఉద్దేశించి సర్పంచులు వారి యొక్క అభిప్రాయాలను సభ ముందు తెలియజేయడం జరిగింది. ఇట్టి సభకు అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, రోడ్డు భద్రత కమిటీ సభ్యులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఎస్ ఎస్ జి గ్రూప్ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాత్రికేయులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరైనారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి/ఆర్ డి ఓ జి. శ్రీనివాసరావు, ఎంపీడీవో జి.సత్యనారాయణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందుపట్ల పాపి రెడ్డి,తహసిల్దార్ వనజా రెడ్డి, ఎంపీఓ శ్రీపతి బాపు రావు, పి ఆర్ ఏఈ బి.రాజ్ కుమార్, ఏఈఈ ఆర్ డబ్ల్యూ స్ ఆర్. మహేందర్, మండల వ్యవసాధికారి ఇ.శివ లీల, మెడికల్ ఆఫీసర్ ముస్తఫా, మండల విద్యాధికారి బి. శ్రీనివాస్, ఐ సి డి స్ సూపర్వైజర్ సరోజ, ఏఈ హౌసింగ్ కాంక్ష,ఏ పి ఓ బి.

# 99 రోజుల కార్యాచరణపై అధికారుల సమీక్ష

**• గొల్లపల్లిలో మండల స్థాయి సమావేశం**

**• గ్రామాభివృద్ధి పనులపై అధికారుల ఫోకస్ – గొల్లపల్లి సమావేశం**

**• పెండింగ్ సమస్యల పరిష్కారానికి దిశానిర్దేశం – గొల్లపల్లి మండల సమావేశం**

**గొల్లపెల్లి,ఏప్రిల్ 16 :**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం ముస్కు శ్యాంసుందర్ ఫ్యాక్షన్ హాల్‌లో మండల స్థాయి సమావేశం నిర్వహించారు.సమావేశంలో గ్రామాల వారీగా చేపట్టిన అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు.రైతు భరోసా,రైతు రుణమాఫీ,ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు,మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు వంటి సంక్షేమ పథకాల అమలు తీరును అధికారులు పరిశీలించారు.అలాగే గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న పారిశుధ్యం,విద్యుత్ దీపాలు,తాగునీరు వంటి ప్రాథమిక సమస్యలపై చర్చించి,వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించి,గ్రామాల అభివృద్ధిని మరింత వేగవంతం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎన్.రవీందర్ రావు,తహసీల్దార్ ఎండి.మజీద్,ఏఎంసీ చైర్మన్ భీమా సంతోష్,స్థానిక సర్పంచ్ నల్ల నీరజ,మండల ప్రత్యేక అధికారి ఎస్.కిషోర్,ఏఈఈ కళ్యాణ్ రెడ్డి,ఎంపిఓ ప్రదీప్ కుమార్,ఎంఈఓ రాజన్న,మండల వ్యవసాయ అధికారి కరుణ,మండల వైద్యాధికారి శ్రీకాంత్,ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ లక్ష్మీ ప్రసన్న,వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.

# మహిళ అనుమానాస్పద మృతి.. ఒంటిపై నగలు మాయం!

**ఆర్మూర్,ఏప్రిల్16 :**



ఆలూర్ మండల పరిధిలోని మచర్ల గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. స్థానిక గ్రామానికి చెందిన సుంకరి జయపాల (52), తండ్రి దేవన్న అనే మహిళ తన నివాసంలోనే అనుమానాస్పద స్థితిలో శవమై కనిపించడం స్థానికంగా కలకలం రేపింది. బీడీలు చుడుతూ జీవనం సాగించే ఆమె మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఘటన వివరాల్లోకి వెళ్తే.. బుధవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో జయపాల తన ఇంటి ముందు కూర్చుని అన్నం తింటుండగా ఎదురింటి వారు చూశారు.అయితే, రాత్రి 8 గంటలు దాటినా ఆమె ఇంటి బయటకు రాకపోవడం, ఫోన్ చేసినా ఎత్తకపోవడంతో కుటుంబ సభ్యులకు అనుమానం కలిగింది. వెంటనే వారు ఇంటికి చేరుకోగా తలుపులు లోపలి నుండి గడియ పెట్టి ఉన్నాయి.దీంతో చుట్టుపక్కల వారి సహాయంతో తలుపులను పైకి లేపి లోపలికి వెళ్లి చూడగా, జయపాల తన బెడ్‌రూమ్‌లోని మంచంపై మృతి చెంది పడి ఉంది.మృతురాలి ఒంటిపై ఉండాల్సిన బంగారు తాడు,చెవి కమ్మలు మరియు కాళ్ల మెట్టెలు మాయమవ్వడంతో,ఎవరో దుండగులు ఆమెను హతమార్చి నగలతో పరారైనట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.మృతురాలి అన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. క్లూస్ టీమ్ మరియు పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి,మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి

# పెద్దపల్లి జిల్లా టీఎస్ జేయు అధ్యక్షుడిగా గట్టు మహేష్ గౌడ్ నియామకం

**పెద్దపల్లి, ఏప్రిల్ 16;**



తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్ జె యు) పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా గట్టు మహేష్ గౌడ్ ను నియమించినట్లు టీఎస్ జేయు రాష్ట్ర అధ్యక్షుడు నారాగోని పురుషోత్తం,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ సంయుక్తంగా ప్రకటించారు. మహేష్ గౌడ్ కు నియామక పత్రాన్ని అందజేశారు.గతంలో పనిచేసిన అధ్యక్షులు యూనియన్ కొరకు సక్రమంగా పనిచేయకపోవడంతో వారిని గత నవంబర్ 2025 లో పదవుల నుంచి తొలగించి మళ్లీ నూతన అధ్యక్షుడి స్థానాన్ని భర్తీ చేయడానికి జిల్లా కమిటీలో చర్చించి నూతన అధ్యక్షుని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా అధ్యక్షుడు మహేష్ గౌడ్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ కీలక బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం కృషి చేస్తానని, జిల్లాలో ఉన్న మీడియా ప్రతినిధుల సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని పేర్కొన్నారు.అలాగే టీఎస్ జేయు సంస్థను మరింత బలోపేతం చేస్తూ, జర్నలిస్టుల ఐక్యత కోసం కృషి చేస్తానని తెలిపారు. నా మీద నమ్మకంతో నన్ను అధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు నారాగోని పురుషోత్తం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ అవునూరి సంపత్, కొయ్యల రాజమల్లు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పెద్దపల్లి జిల్లా టీ ఎస్ జే యు అధ్యక్షులు మహేష్ నియామకం కావడం పై పలువురు జర్నలిస్టులు, నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు...

# మాస శివరాత్రి సందర్భంగా రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు



**వేములవాడ, ఏప్రిల్ 16:**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం లో గురువారం మాస శివరాత్రి సందర్భంగా విశేష పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం పరివార దేవతలకు ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. సాయంత్రం మహా లింగార్చన కార్యక్రమంలో భాగంగా 365 జ్యోతులను వెలిగించి భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. ఈ కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు ఈశ్వర్, సురేష్ ఆధ్వర్యంలో అర్చకులు, వేద పండితులు ఏకాంతంగా నిర్వహించారు.

# అరైవ్-అలైవ్ అవగాహన కార్యక్రమం




**పెద్దపల్లి, ఏప్రిల్ 16;**

పెద్దపల్లి మండలం ఆర్.కె. ఫంక్షన్ హాల్‌లో అరైవ్–అలైవ్ అవగాహన కార్యక్రమం రూరల్ ఎస్సై మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిలుగా పెద్దపల్లి డిజిపి రాం రెడ్డి, ఏసిపి జి.కృష్ణ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులు, పిల్లలలో రక్షణాత్మక డ్రైవింగ్, రోడ్డు భద్రత ప్రాముఖ్యత, ట్రాఫిక్ నియమాల పాటింపు, హెల్మెట్, సీట్ బెల్ట్ వాడటం, ఓవర్ స్పీడింగ్, డ్రైవింగ్ ప్రమాదాల గురించి అవగాహన కల్పించారు.అందరికీ రోడ్డు భద్రత,ప్రమాద నివారణకు సంకల్పం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ,ఎంపీడీఓ, ఎంఏఓలు,ఇతర శాఖల అధికారులు,గ్రామ పంచాయతీ సర్పంచులు, రాజకీయ నాయకులు, సామాన్య ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జెఎస్ఎస్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక






**పెద్దపల్లి, ఏప్రిల్ 16;**

గురువారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్ లో జరిగిన జర్నలిస్టు సంక్షేమ సంఘం (జెఎస్ఎస్) జిల్లా అధ్యక్షునిగా వెన్నంపల్లి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శిగా వోడ్నాల తిరుపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులకు అన్ని రకాలుగా అండదండగా ఉంటూ వారి శ్రేయస్సుకు అహర్నిశలు పనిచేస్తానని, అలాగే సంఘ శ్రేయస్సుకు పాటుపడతానని అన్నారు

# తాహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మితంగా తనిఖీ చేసిన ఆర్డిఓ శ్రీనివాస్



**జైపూర్, ఏప్రిల్ 16:**

మంచిర్యాల్ జిల్లా జైపూర్ మండల్ లో మంచిర్యాల్ రెవెన్యూ డివిజనల్ అధికారి తాహసిల్దార్ కార్యాలయం జైపూర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి కార్యాలయంలోని సిబ్బంది నిర్ణీత సమయంలో విధులకు హాజరుకావాలని, భూభారతి పెండింగ్ ఫైళ్లను త్వరగా పూర్తిచేయాలని, సాదాబైనామ అప్లికేషన్లను ప్రభుత్వం సూచించిన నిబంధనల ప్రకారం విచారణ చేసి పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జైపూర్ మండల తాసిల్దార్ రెడ్డి, డిడి జనగామ సంతోష్, ఆర్ ఐ అపర్ణ, తిరుపతి, జిపిఓ భారతి తదితరులు పాల్గొన్నారు.

